# వెలుగు

వి. రాజారామమోహనరావు

ఆ తల్లి, యిద్దరు కూతుళ్లు ఆ వూరొ
మూడురోజులయింది. వొచ్చిన మొ
రోజే వాళ్లు రంగడి కళ్ళల్లో పడ్డారు.

మొదటిసారి వాళ్ళని చూడగానే
వాటు ప్రకారం వాళ్ళదగ్గర యేమేమున్నా
చూశాడు. తంబూరాలా వున్న వాయిద్య
చిన్న డోలక్, వో గుడ్డమూట, సంచీ.
వాళ్ళచేతుల్లో యివే కనిపించాయి. ఆ రో
రైల్లోంచి దిగిన జనమే తక్కువ. రై
దిగిన వాళ్ళందర్నీ చూసినట్టే వీళ్ళనీచూశా
రంగడు.

ఇంక అప్పుడు, ఆ వాతావరణంలో త
చెయ్యగలిగిందేం కనిపించక స్టేషన్ బ
టకు వచ్చాడు. అప్పటికే వాళ్ళు ముగ్గు
స్టేషన్ బయటకు చేరారు.

ఎక్కేన వాళ్ళు యెక్కి వెళ్ళిపోగా, ఇం
అయిదారు రిక్షాలు ఖాళీగా మిగిలిపోయాం
వీళ్ళు ముగ్గురూ రిక్షా ఎక్కుతారేమో
యిద్దరు ముగ్గురు రిక్షావాళ్ళు ప్రయత్న
చేశారు. రిక్షా వొద్దని స్టేషన్ బయట అల
నిలబడ్డ వాళ్ళనిచూస్తూ ముందుకు నడిచా
రంగడు.

స్టేషన్‌కి వూరికి అరమైలు దూరం. అం
వల్ల కేవలం ఆ స్టేషన్ కోసమే నాలు
కొట్లు తప్ప ఆ పరిసరాల్లో మరేం లేవు.
కొట్లేనా స్టేషన్‌నుంచి బయటకి వెళ్ళేదా
ఎడంవేపే వరసగా వున్నాయి. కుడివేపం
ఖాళీ స్థలమే. ఆ నాలుగింట్లో కొంచెం
కొట్లో హోటలు. బయటవేసిన రెండుబల్ల
దగ్గర్నుంచీ, లోపలున్న ఆరు టేబుళ్ళవర
మొత్తం హోటలంతా రోడ్డుమీదకే కనబ
తుంది.

కిళ్ళీకొట్లో వో సిగరెట్ కొని, వెలిగిం
హోటల్‌ముందు చతికిలబడ్డాడు రంగడు.
చెయ్యటానికి పనేంలేదు. పొద్దున్నుంచీ
మామూలుచోట్లు .... బస్‌స్టాండు, స్టేష
తాలూకా ఆఫీసు, యిలా ఒకదాని తరా
మరోదానిచుట్టూ తిరిగినా ఏ అవకాశం క
రాలేదు. యే జేబూ చేతికందలేదు.

కొద్దిగా నీరసంగానూ, నిరుత్సాహంగా
కూడా వుంది రంగడికి. చేతిలో తిన్నగా డ
లేనప్పుడు, యిలా నీరసంగానే కా
తిక్కగా వుండటంకూడా మామూలే. అల
టప్పుడు వాడి ఆలోచనలో అనేక ర
బూతులు కదుల్తాయి. వాడి పరిస్థితిని, వా
జీవితాన్ని, కళ్ళకెదురుగా కనిపించే వాటి
కనిపించకుండా పీక్కుతినే వూహల్ని

రకాలగా బూతులు తిట్టుకుంటాడు.

ప్రపంచం అంటే యేమిటో తెలిసేజ్ఞానం వచ్చిందగ్గర్నుంచి, వాడి స్థితేమిటో, వాడేమిటో రంగడికి స్పష్టంగా అర్థమైంది. వాడంతగా వాడు జేబు దొంగగా మారలేదు. దిక్కూ, మొక్కూలేక రోడ్లమీద తిరిగేవాణ్ణి ఎప్పుడు యే శక్తి జేబుదొంగగా మార్చిందో వాడికి ఖచ్చితంగా తెలియదు. చిన్నతనంలో తనలాంటి కొందరు కుర్రాళ్ళ ముఖాలు, రకరకాలుగా తిన్న కొన్ని దెబ్బలు మాత్రం లీలగా గుర్తున్నాయి. జేబులు కొట్టడంతప్ప మరో పనిమీదకి దృష్టి అంతగా మళ్ళని మనస్తత్వం ఎలా అబ్బిందోకూడా వాడెప్పుడూ ఆలోచించలేదు. ఈ చిరాకు, యీ దబ్బు బాధలేని బతుకు ఎలా బతకాలి! సుఖంగా హాయిగా బతకటానికి దారేం దొరుకుతుంది. ఇదే చాలావరకు వాడి ఆలోచన.

ఒకటి రెండుచోట్ల, కొంతమంది బాగా వున్నవాళ్ళు కూడా, కూడా తిరిగి పైకి రావాలని కొన్ని ప్రయత్నాలు చేశాడు. అడ్డమైన పనులకీ వుపయోగించుకొని అయిదో పదో ఇవ్వటం తప్ప వాళ్ళవల్ల యేం ప్రయోజనం కనిపించలేదు. దాంతో తన పైవాళ్ళని తను సాధించలేననుకున్నాడు రంగడు.

పాకెట్‌మార్ అని, జేబులుకొట్టే వెధవని, చాలామంది అనటం, అసహ్యంగా చూట్టంలాంటి అవమానాలకి ఎన్నో యేళ్ళుగా అలవాటు పడిపోయాడు. వాడి వొంటికి దెబ్బలు, మనసుకి అవమానాలు మామూలైపోయాయి. అలాగే యే జేబూ దొరకని రోజులు, దొరికినట్టే దొరికి చెయ్యి జారిపోయిన రోజులూ చాలా వాడి జీవితంలో వున్నాయి. ఈ నీరసం, నిరుత్సాహం కొత్తవేమీ కావు. ఇలా డల్‌గా వున్నప్పుడే యేదో వ్యాపకం కావాలి. యేదేనా కాలక్షేపం కావాలి. అలాంటిదేదో ఒకటి చూసుకొని రోజు గడిపేయటం రంగడి అలవాటు.

ఏ ఆధారం దొరుకుతుందా అని రంగడు చూస్తున్న సమయంలో వాడు కూచున్న బల్ల పక్కనుంచి "మూడు కాఫీలియ్యండి" అన్నమాట వినబడింది. తలెత్తి చూశాడు.

అంతకుముందు రైలు దిగిన ముగ్గురు నిలబడున్నారు. ఆడవాళ్ళు హోటల్‌లోకి వెళ్ళి కూచునే అలవాటు ఆ చుట్టుపక్కల లేకపోవటంవల్ల, రంగడి కెదురుగావున్న బల్లమీద వాళ్ళని కూచోమని సప్లయర్ కుర్రాడు కాఫీలకోసం హోటల్లో కెళ్లాడు.

చేతిలో సామాన్లు బల్లమీద వో పక్కగా పెట్టి రెండోవేపు కూచున్నారు ముగ్గురూ. కుర్రాడు కాఫీలు తెచ్చియిచ్చాడు.

వాళ్ల వేపు చూస్తూ, "యే వూరెళ్లాలేంటి?" అడిగాడు రంగడు.

"ఏ వూరూ ఎళ్లక్కరలేదు" అంది తల్లి.

"ఏ వూరు ఎళ్లక్కరలేదా?" అన్నాడు కొంచెం ఆశ్చర్యంగా. దగ్గరలో యేదో పల్లెటూరికి వెళ్లే బాపతనుకున్నాడు రంగడు.

"ఎల్లక్కర్లేదని చెప్పటంలా." అంది యీసారి ముగ్గుర్లోకి చిన్నది. విసిరిన కత్తిలా వొచ్చి వినిపించిన ఆ మాటకి ఆ అమ్మాయి వేపు చూశాడు రంగడు. సరిగ్గా అదే సమయంలో ఆ పిల్లా తాగుతున్న కాఫీ గ్లాసు మీంచి తలెత్తి చురుక్కుమని చూసింది. ఆ చూపు బలే చిత్రంగా అనిపించింది రంగడికి. అందులో కోపమే వుందో, కొంటెతనమే వుందో అర్థం కాలేదు.

అలా చురుక్కుమని చూసిన అమ్మాయి మీంచి, ఆ అమ్మాయి ముఖంమించి వో రెండు క్షణాలు చూపు మాత్రం మార్చుకోలేకపోయాడు. అనుకోకుండానే రెండో అమ్మాయివేపు, ఆ అమ్మాయి కళ్ళవేపు చూశాడు.

ఇందాకటి అమ్మాయిలా చురుక్కుమనేలా చూడాలనీవున్నా, చూసేశక్తి యీ అమ్మాయికి లేదని రంగడికి వెంటనే తెలిసిపోయింది. రెండుకళ్ళు లొత్తలు పడున్నాయి. కొంచెమేనా చూపులేని గుడ్డిదీ అమ్మాయి.

మాటమీద మాట కలిపి వాళ్ళతో కబుర్ల



లోకి దిగాడు రంగడు. వాళ్లు ము రూ కాఫీలు తాగాక వాళ్ళవెనకే తనూ లే డు. హోటల్‌కి ఎదురుగా, రోడ్డుకి కుడివే న్న ఖాళీ స్థలంలోకి నడిచి చింతచెట్టు వన చేరారు.

తల్లిపేరు లక్ష్మమ్మ. ద్దాదాపు అర యకి దగ్గరపడుతున్న వయసు. పెద్దది డ్డి అమ్మాయి. పేరు సుశీల. చిన్నమ్మాయి రు రత్న. అప్పచెల్లెళ్లిద్దరి వయసు తిక ముప్ఫకి మధ్యలో వుంటుంది. వా కో వూరంటూలేదు. వూరూరూ తిరిగి ట్ట గడుపుకోడమే పని. వో అరగంట హ క్క కొచ్చేటప్పటికి వీటితోపాటు వాళ్ళుచేసే ని, వాళ్ళ గొడవలు మరికొన్ని తెలిశాయి ంగ డికి.

రంగడితో ఎక్కువగా లక్ష్మమ్మే వ ట్లా డింది. అప్పుడప్పుడు కల్పించుకుని వ ట్లా దినా రత్న యెక్కువగా చూపుల్తోటే లం గడిపింది. అసలు యించుమించు మా డ కుండా అన్నీ వింటూ కూచున్నది సుశీ

ఎంత బిగబట్టుకున్నా రంగడి చూ ా, మనసు రత్నవేపే పరిగెడుతున్నా ...

"లంజముండ పిటపిటలాడుతూ పచ్చి బ్బ రిలా వుంది. పైగా ఎదుటోళ్ళ గుం ల్ని పీక్కుతినేసేలా చూపులొకటి" అనుకునా డు. అయినా సాధ్యమయినంత వరకూ ట పడిపోకుండా లక్ష్మమ్మతోటే కబుర్లుచెపా డు.

"అయితే ఏం కధలు చెప్తతారు?" నడి గాడు మాటల మధ్యలో రంగడు.

"శాలా సెబుతాం,... దేసింగురాజు ధ, పల్నాటి కధ, బాలనాగమ్మ, లక్ష్మమ్మ ..." అంది రత్న.

తంబురాలాంటి ఆ వాయిద్యం వాయిస్తూ అసలు కధ సుశీలే పాడుతుందని, తల్లి రత్న వంత చెపుతారని. కొంచెం జనం యెక్కువగా చేరేచోట కూచుని కధ చెప్పి అడుక్కోటం వాళ్ళు చేసేపనని రంగడికి చెప్పారు.

"ఈవూరు మాకు కొత్తకదా. జనంబాగా చేరేచోటు కొంచం నువ్వే చూపించాలి ..." అంది లక్ష్మమ్మ.

"అలాగే" అన్నాడు రంగడు

ఆ రోజేకాదు ఆ తర్వాత రెండురోజులు వాళ్ళతోటే కలిసి గడిపాడు రంగడు. మొదటి రోజు పెద్ద మార్కెట్ దగ్గర ట్రాఫిక్ అడ్డు లేనిచోటు చూపించి వీళ్ళని కూచోబెట్టాడు రంగడు. రెండుగంటలు సాగినకధ పూర్తి అయ్యేటప్పటికి జనంవేసిన డబ్బు పన్నెండు రూపాయల చిల్లర అయింది. రెండోరోజు అక్కడే చెప్పారు. మూడోరోజు పోస్టాఫీస్ దగ్గరకి తీసికెళ్లాడు రంగడు.

మొదటిరోజుకన్నా, రెండోరోజు, రెండో రోజుకన్నా మూడోరోజు డబ్బులెక్కువ వచ్చాయి. గుడ్డిదయినా సుశీల గొంతు గొప్పది. ఎంత హడావిడిగా వెళ్ళేవారేనా సరే ఆ గొంతు వినపడితే రెండుక్షణాలేనా ఆగి వినకుండా వెళ్ళటంలేదని రంగడు గ్రహించాడు. దానికితోడు డోలక్ వాయిస్తూ, ఒళ్లు విరుచుకుంటూ కధ మధ్యలో రత్నపాడే సినిమా పాటలు జనానికి మంచి హుషారుగా వున్నాయి. సుశీలంత మంచిగొంతు కాక పోయినా డాన్సుపాటలు, హుషారు పాటలు, రెండర్థాల పాటలు రత్న పాడుతుంటే జనా నికి పోయింత ఆకర్షణగా వుండి.

వాళ్ళతోపాటు కలిసి గడుపుతూంటే రంగ డికి బాగానేవుంది. ఈ మూడు రోజులు వాళ్ళకి కావాల్సిన కాఫీలు, టిఫిన్‌లకి తనే ఖర్చు పెట్టాడు. వండుకోటానికి కావల్సిన వన్నీ తనే తెచ్చాడు. లక్ష్మమ్మ ఎన్నోసార్లు డబ్బు యివ్వబోయినా తీసుకోలేదు.

"హోటల్లో నేను తింటే ఖర్చవ్వదా.... పైగా రుచిగా హాయిగా మీతో తింటున్నాను" అన్నాడు. అలా కాదని లక్ష్మమ్మ మరీ బల వంతంచేసి డబ్బివ్వబోయినప్పుడు "వుండనీ, తరవాత తీసుకుంటాలే. ఇప్పుడు మనెవ్వరం వూళ్ళెల్లి పోటం లేదుగా" అన్నాడు.

మూడు రోజులు గడిచేటప్పటికి రంగడిలో ఆ వుద్దేశం బలపడింది. తెల్లారాక వీలు చూసుకుని లక్ష్మమ్మతో మాట్లాడి ఎలాగేనా వొప్పించా లనుకున్నాడు ఆ రాత్రి పడు కుంటూ.

* * *

వేసవికాలం అవటంవల్ల, వాన బెడద లేకపోటంవల్ల, స్టేషన్‌బయట ఖాళీస్థలంలో చింతచెట్టుకిందే మకాం పెట్టారు. వొండు కోటం, తింటం అక్కడే. చీకటి పడ్డాక మాత్రం స్టేషన్ నీడకెళ్ళి పడుకుంటున్నారు.

నాలుగోరోజు పొద్దున్న నిద్రలేచి, ముఖాలు కడుక్కుని కాఫీల్తాగి, చెట్టుకింద చేరిన కాస్సేటికి నెమ్మదిగా తన మనసులో మాట బయటపెట్టాడు రంగడు.

"ఎలాగా నాకూ యెవరూలేరు. యిలా కుదురులేకుండా, గాలికెగిరే కాయితంలా వుండటంకూడా నాకు బాగోలేదు. నువ్వు నీ కూతురు వొప్పుకుంటే నీకు అల్లుణ్నవ్వాలని వుంది" అన్నాడు రంగడు లక్ష్మమ్మతో.

తనన్నమాట ముగ్గురూ విన్నా యెవరి లోనూ, ఏం చలనం లేకపోటం, ఏమాత్రం హుషారు కనిపించకపోటం కొంచం ఆశ్చర్య మేసింది రంగడికి.

"మీకు పూర్తిగా యిష్టమైతేనే. తొంద రేం లేదు. ఈ రాత్రికి ఆలోచించుకునే చెప్పండి. మీరు సరేనంటే సుశీలని రేపే చేసుకోమన్నా పెళ్ళి చేసుకుంటా" అన్నాడు రంగడు.

'సుశీలని చేసుకుంటా' అన్న రంగడి మాటకు ముగ్గురూ ఒక్కసారి వులిక్కిపడ్డారు. ఆశ్చర్యపోయారు.

"ఏంటి....సుశీలనా" అని పైకే ఆశ్చర్య పోయింది లక్ష్మమ్మ.

"అవును. సుశీలనే" అన్నాడు ర గడు నవ్వుతూ.

సుశీలకి ఆ మాటతో గుండెలు ... దడ లాడాయి. ఒళ్ళంతా తియ్యగా వణికిన ... పిం చింది. పెదవి కదిపి మాట్లాడక ... యినా మనములోనే చాలా మాటలు పుట్టాయి.

ఏం చెయ్యాలో, ఏం చెప్పాలో ... క్కు తోచని దానిలా లక్ష్మమ్మ కూడా పెద్దక... తుర్ని ... కమ్ముకున్న కళ్ళతో కాస్సేపు ... చూసు కుంది.

* * *

'జేబురొంగే.... వరిగా కుదురులేని ... తుకే. ఆయితేనే మగాడు.... యిన్నాళ్లికి ... శీలని చేసుకుంటానంటున్నాడు. చూసిన యెదవ లందరూ కంటికి నదురుగా కనిపిస్తుందని రత్నసుట్టూ తిరిగేవాళ్ళేకాని సుశీలవేపు చూసిన వాళ్ళైనా లేరు. తనంత తను యిష్టపడి ఆ గుడ్డిదాన్ని చేసుకుంటానంటున్నాడు. ఏమైతే అవనీ పెళ్ళి చేసెయ్యటమే మంచిది' అను కుంది లక్ష్మమ్మ ఆ రాత్రి.

* * *

అదేరాత్రి ...

'మనిషి యెలావుంటాడో .... సినిమా హీరోలా బాగానే వుంటాడని చెప్పింది రత్న. ఎలావుంటేనేంలే మంచి మనసుతో దేవుళ్ళా నా గుడ్డి బతుక్కి తోడవుతానంటున్నాడు. ఎంత సక్కగా, యెంత తెలివిగా మాట్లాడు తాడు రంగడు. అమ్మెలాగా ఒప్పుకుంటుంది. వొప్పుకోకపోతే నేనే బతిమలాడాలి వొప్పు కోమని' అనుకుంది సుశీల.

* * *

'కొమ్ముత్తిరిగిన మగాళ్ళే నా సూపులకి గిలగిలలాడి కిందా, మీదా అయ్యారు. పెద్ద పోటుగాడిలా పోజుకొడుతున్నాడు గుడ్డి దాన్ని చేసుకుంటాడంట. చేసుకోనీ.... యెక్కడికి పోతాడు. యెంత చేసుకున్నా అయ్యేది అప్పమొగుడేగా ....' అనుకుంది వుక్రోషంగా రత్నా అదేరాత్రి.

* * *



రంగడు మాత్రం యేం అనుకోలేదు. జరగబోయే దేమిటో తెలిసున్నవాడిలా ఆ రాత్రి పూటుగా, సారాతాగేసి, అర్ధరాత్రి దాటేదాకా అటూ యిటూ తిరిగి, యింక రెండుమూడు గంటల్లో తెల్లారుతుందనగా వచ్చి పడుకుని-నిద్రపోయాడు.

* * *

తెల్లారాక, రంగడు నిద్రలేచాక 'తనకి, సుశీలకి యిష్టమేనని' యింత ముఖం చేసుకుని చెప్పింది లక్ష్మమ్మ రంగడితో.

తన పెళ్ళి తనే ఏర్పాటు చేసుకొని, వేణుగోపాలస్వామి ఆలయంలో ఆ మరునాడు సాయంత్రం రంగడు సుశీలని పెళ్ళాడేశాడు. పెళ్ళికి తనవేపునుంచి తన శిష్యుల్లాంటివాణ్ణి, తనతో కొంచెం చనువుగావుండే వాణ్ని రాజుని తీసుకొచ్చాడు. 'వీడే యీ వూళ్ళో నాకన్నీ' అని చెప్పాడు లక్ష్మమ్మకి.

పెళ్ళిరోజు పొద్దున్నా, అంతకు ముందు రోజూకూడా యెలాగేనా తల్లిని అడగాలని ప్రయత్నం చేసింది సుశీల. అడిగి రంగడు ఎలావుంటాడో, ఎత్తుగా వుంటాడో, ఎర్రగా వుంటాడో, వంకీలజుట్టో యిలా వివరాలన్నీ తెలుసుకోవాలనుకుంది. అయినా తన కోరికను ఏదో అణచిపెట్టినట్టు తల్లిని అడగలేకపోయింది.

చివరికి చెల్లెల్నే అడిగింది. "మీ బావ యెలా వుంటాడో చెప్పవా" అని.

"ఎన్నిసార్లు చెప్పాలే. దుక్కలా బాగానే వుంటాడని చెప్పేగా" అంది రత్న విసుగ్గా.

ఇదివరకు చాలా వూళ్ళల్లో, చాలాసార్లు మగ గొంతులు వినపడినప్పుడు, కొంచెం యెవరేనా తల్లితోగానీ, చెల్లెల్తోగానీ మాట కలిపినప్పుడు, వాళ్ళ రూపురేఖల గురించి రత్నని అడగటం, అడిగి వాళ్ళెలావుంటారో రత్న వివరించి కబురులు చెపుతుంటే వింటం సుశీల గుడ్డి బతుక్కి సరదా. వయసు పైడిన తన ఆడమనసుని అలాగే చాలా ళ్ళగా తృప్తి పరుచుకుంటూ వచ్చింది.

ఏ మగాడి గురించి యెప్పుడు అడిగినా రదాగా కబుర్లు చెప్పే రత్న అలా ఎందుకు సుక్కుందో అర్థంకాకపోయినా మనసు చివుక్కమంది సుశీలకి. ఆ బాధను పెళ్ళినాటి త్రివరకూ దాచుకుంది. ఆ తొలిరాత్రి షన్ నీడ చీకట్లో రంగడి కాలివేళ్ళ దగ్గరంచీ, తలమీది జుట్టువరకూ తడిమి,తడిమి హాసుకుంది సుశీల. తనవేళ్ళ స్పర్శతో అంత వరకూ తన గుండెల్లో దాచుకున్న చాదు గుడ్డికోరికని అణువణువునా ముద్దులిచ్చి, వోదార్చుకుని చివరికి తృప్తిగా సంతోషంగా నిద్రపోయింది.

అందరూ ఒకచోటే పడుకుంటున్నా, రత్న లక్ష్మమ్మ కొంచెం దూరంగా మరో వేపు పడుకుంటున్నారు. జనం లేనిచోట కొంచం చాటు చూసుకుని రంగడు, సుశీల పడుకుంటున్నారు.

పిచ్చెక్కిందానిలా వొళ్ళంతా ఆత్రంగా సుశీల అలా తడుముతుంటే మొదటిరాత్రి బాగానే అనిపించింది రంగడికి. రెండో రాత్రి మాత్రం అంత హుషారుగా అనిపించలేదు.

పెళ్ళయ్యాక ఓ మూడురోజులు రోడ్ల మీద కథ చెప్పటం మానేసినా, నాలుగోరోజు మరలా ఆరంభించారు. ఆరోజు డబ్బులు బాగానే పోగయ్యాయి. కథ అయిపోయాక వాళ్ళని స్టేషన్ దగ్గరకి పొమ్మని తను సారా కొట్టువేపు నడిచాడు రంగడు.

రంగడికి మంచి హుషారుగా వుంది. గుడ్డిదయినా సుశీల అడుగడుగునా రంగడికి అన్ని సౌకర్యాలు చూస్తోంది. దగ్గరే కూచుని

*WITH D. EPAVALI GREETINGS FROM:*

# Sree Prab ıakara Advertisers

Specialists in Tapereco lers, Jingles, Spots, Sponsored Programmes for Radio ınd T.V. commercial services.

*ADDRESS*


22, VYASARAO STREE
**T. NAGAR, MADRAS-600 )17**
Phone : 443697

3-4-713, LINGAMPALLY ST. No. 1
**HYDERABAD-500 027**
Phone : 64630

★

వెలుగు లొలికే నవజ్యోతి -నాలో
పలికించునా ప్రేమగీతి!
ఫొటో: ్. శివన్నారాయణ

★



కొవరి కొవరి తివిపించటం, రాత్రి నిద్ర పొయ్యేవరకూ కాళ్లు పిసకడం.... ముక్కా మొక్కా లేకుండా రోజులు గడిపి రంగడికి యీ జీవితం జమీందారు జీ కంలా వుంది.

అవలే హుషారుగా వుంది. దాని తోడు చుక్కేసుకుంటే మరింత హుషారుగా వుంట దమకున్నాడు. దారిలో రాజు కలిసే ప్పటికి "రారా ఎల్లి మందు కొడదాం" ) జత చేసుకున్నాడు.

"ఎంతేనా గురుడు కొత్త పెళ్ళికొడుకు.. మంచి జోరుమీదున్నాడు" అని గ్లాస ర్వాత గ్లాసు రంగడితో కలిసి సమానంగా రాజూ పట్టించేశాడు.

ఆ లంజా, యీ లంజా అని చాలా బూతులు మాట్లాడుకున్నారు. మంచి నేర్పుగా కొట్టేసిన జేబుల గురించి వాటిలోని పసుల బరువునుగురించీ మాట్లాడుకున్నారు. తాగుతున్న సారాకి యీ కబుర్లు నం డులా వున్నాయి యిద్దరికీ. అలా కబుర్లలోనే మధ్యలో రాజన్నాడు.

"గురువా .... నువ్వు హుషారుమీదున్నావు. నన్ను హుషారు సేత్తున్నా కొత్త పెళ్ళికొడుకువి. ఖుషీ ఖుషీగా వున్నా అన్నీ బాగానే వున్నాయి కానీ, మంచి ంకం మీదున్న రత్న నొదిలేసి ఆ గుడ్డిదాని కట్టుకున్నావేంటి గురూ....ఆ చిన్నదాన్ని సూత్తే ఎలాంటోడికైనా మతిపోద్దే. నీకీ గు విళ్ళో ఏం కనబడింది గురూ...." అని

ఉత్తప్పుడైతే నా పెళ్లాం గురించి మరదలు గురించి నీకెందుకురా ఎదవా అని తన్నేవాడేమో కానీ, తన ప్రతిభను గుర్తించే శిష్యుడు అలా అడగటం, అందులో మందు మత్తు లోపలికి దిగుతూ ఎగదన్నుతున్న హుషారు....నిజం చెప్పేశాడు రంగడు. తన మనసులోవున్న మాటని ముసి ముసిగా నవ్వుతూ రాజుకి చెప్పేశాడు.

"వోరి ఎదవా యీ గురుడి దగ్గర నువ్వు నేర్చుకున్నది ఇంతేనా....మరదలు పిల్లకి సోకుంది. మంచి వొళ్లుంది కాదన్ను....కానీ అందరి మగాళ్ళలా ఆ గుడ్డిది నా కొద్దు, నీ చిన్నదాన్ని కట్టుకుంటానంటే అళ్ళమ్మ ఛీకొట్టి నన్ను ఎల్లగొట్టి వుండేది. పైగాగుడ్డిదైనా మా ఆవిడ పాటలేకపోతే ఆళ్ళకి యీ సంపాదనే లేదురా....దాని గొంతుబంగారం అదీకాక గుడ్డిది. అంత బాగా పాడుతోంటే అందరికీ జాలెక్కువ. కాసులు గలగలా రాల్డానికి కారణం అది. అదే లేకపోతే రత్న పావలాకి, అర్ధకి ఆడిదగ్గర యీడి దగ్గర పడుకుని బతకాల్సిందే..తెలిసిందా.." అన్నాడు రంగడు.

"అది సరే గురూ. కానీ.."అంటూ ఏదో అనబోయాడు రాజు.

"ఉండరా నీ సందేహం నాకు తెలుసు అదీ సెపుతా. అసలీ పెళ్ళి గుడ్డిదానికోసమూ కాదు. మరదలికోసమూ కాదు. నా కోసం. యీళ్ళ పాటదగ్గర జనం బమ్మాండంగా చేరుతున్నారు. ఎటూ.తిరగఖ్ఖర్లేకుండా రోజుకి వో జేబేనా గేరంటీ. ఏరోజేనా బద్దకంగా వుండి మనం తొంగున్నా పర్లేదు. ఆళ్ళే సంపాదించి పెడతారు. యింక రత్నంటావా అదెక్కడికి పోద్దిరా. నేనెవర్ని. దాని అప్పమొగుడ్ని.అది నాకు మరదలు. నాలుగురోజులాగితే దాన్ని సరి చేసుకోవచ్చు" అన్నాడు రంగడు గర్వంగా నవ్వుతూ

అలాగొప్పగా నవ్వుతున్న రంగడ్నిచూసి ఆశ్చర్యపోయాడు రాజు. ఆశ్చర్యపోయి "అమ్మ గురువా నీ తెలివే తెలివిలే అమ్మ అమ్మ."అన్నాడు. రంగడి మాటలు విన్నాక రాజుకి నిజంగానే అలా అనిపించింది. రంగడు గొప్ప మేధావిలాగే కనిపించాడు.

వృత్తి ధర్మంగా, వొకే వూళ్ళో ఎక్కువ రోజులు వుండకూడదని ఆ ముగ్గురితోకలిసి రంగడు మరో వూరు మకాం ఎత్తేసినా చాలా మందికి రంగడి ప్రతిభ గురించి చాలా సందర్భాల్లో చెపుతూ వచ్చాడు రాజు.

విన్న వాళ్ళల్లో చాలామంది రంగడి ఎత్తుకి, వాడి .మనసులోని వుద్దేశానికి ఆశ్చర్యపోయి 'అఖండుడురా' అని అబ్బురపోయారు.

* * *

రంగడికధే కాదు యిలాంటి ఎవరి కథ యెవరు విన్నా ఆశ్చర్యపోటం, ఆ తెలివి తేటలకి మురిసిపోటం మామూలే.

మిగిలిన విషయాలేం ఆలోచించకుండా. విన్నవాళ్ళలో యెక్కువ శాతం యిలాంటి తెలివితేటల్ని మెచ్చుకుని ఆశ్చర్యపోటం తప్ప 'గుడ్డిదాని జీవితాన్ని కూడా వుపయోగించుకునే దరిద్రపు వెధవ పీడేం మనిషి, పచ్చడికింద తన్నాలి' అని కోపగించుకోనంతకాలం, మనలో మంచివేపు, మానవత్వం వేపు మొగ్గు తక్కువగానే వుందన్న మాట.